The First Telugu Bi-weekly in Andhra Desa The only Telugu Newspaper for H E H The Nizam's Dominions

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

103389

సం॥ చందా రూ ౭-౦-౦
అర్ధ " " ౩-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౪

హైదరాబాదు, (దక్కన్.)

GOLKONDA PATRIKA

HYDERABAD (Dn WEDNSDAY 12 4 33

ఒక వారము నకు ప్రకటన ... పరిమితి లేదు.

సంపుటము ౬ { శా.శ. ౧౮౫౫ శ్రీముఖనామ సం॥ చైత్ర బ॥ ౨ బుధవారము ౧౨-౪ ౧౯౩౩ వ. { సంచిక ౯౨

యుద్ధధ్వని

మహా సంగ్రామమునకు పూర్వము యూరపు ఖండమందలి జాతీయరాజ్యము లన్నియు ఒకదానితో నొకటి పైపైని కల్పించుకొని పరస్పర ద్వేషముగల రెండు వర్గములుగ కూడియుండెను. మరల నిప్పుడదే దశవచ్చునేమో యని జనాలో జాతిసమితి శంకించుచున్నది.

రుమేనియా యుగోస్లేవియా, జెకోస్లోవేకియా అను రాష్ట్రత్రయము కలసియున్న వర్గము ఇపుడు ఐకమత్యము గల్గి బలవంతమైనది.

ఇందువలన యూరపుమధ్యలో ఒక క్రొత్త జాతీయరాజ్యము జన్మించినట్లైనది. ఇపుడు జనీవాలో అనర్గము ఒక్క అభిప్రాయముతో ప్రవర్తించుచున్నది. ... అనర్గముయొక్క అభిప్రాయము ... ప్రతినిధిగ నుండు ... ఆలోచించి ... తెలుసుకొను చున్నారని తెలుచున్నది.

... అనర్గముయొక్క ... ప్రాన్సు పోలండు రాజ్యముల ప్రవర్తన ననుసరించుచు నడుచుచున్నవి ... గ్రహింపవచ్చును.

ఇప్పుడున్న పరిస్థితులను ... సంధిని యిచ్చిన సంఘములను రక్షించుటయు ... సంగ్రామములో సంపాదించిన భూములను ... తగ్గింపబడకుండ జూచుటయు అను ముఖ్యోద్దేశ్యములు ... మూలకారణము.

ఈ మిత్రవర్గమునకు ప్రతికూలముగ జర్మని హంగరీ ఆస్ట్రియా బల్గేరియా అను రాజ్యములు కూడియున్నవి. ఈ యిరు రాజ్యములను ఫ్రాన్సు నాయకత్వమున ... ప్రతి ద్వ్యపారము ... ఇటలీ జర్మని రాజ్యములు ... ఫ్రాన్సునకు అనుమానము ...

అపరిమితము లగు తనసేనల తోడ్పాటుతో ఫ్రాన్సు ... బలాత్కారముగ తన నాయకత్వమును ... చెప్పుచు, ఇటలీ-జర్మని రాజ్యములు దాని సేనాశక్తిని తగ్గించుటకు ... యెన్ని యుపాయములనైన బన్నుచున్నవి.

ఇటలీ, జర్మని, హంగరీ రాజ్యముల సేనలు ... అను మాట అమూడు రాజ్యముల ప్రధాన నగరములలో అసత్యమని చెప్పబడుచున్నది. అయినను అటువంటి అనుమానము కొంతవరకైనను ఉండుననుటకు కావలసినంత నిదర్శనము గలదు ... చెప్పబడిన చిన్నవర్గమును సృజించినందు ... తలచబడుచున్నది.

ఈ విధముగ ... వర్గము లేర్పడుచున్నవి. ... ఓడిన వారికిని ... తలచబడుచున్నది.

జాపనుని రాజ్యములలో విషమత్వము రాపియుక స్వాయమును కాపాడగలదను ఆశ కరిగి పోవుచున్నది. జర్మనీలో హిట్లరు అధికారము రాగానే ఆ ఆశ నశించినదన వచ్చును.

ఇటుపక్క దూర ప్రాచ్యదేశములలో జరిగిన విషాదకర వృత్తములు జాతి సమితియందలి విశ్వాసమును తొలగించినవి. జపానిప్పుడు జాతిసమితిని ఎదిరించి గెలిచినది గనుక జాతిసమితి రక్షింపగలదను నమ్మకము ఏజాతీయ రాజ్యమునకును లేదు.

ఈ విధముగ జాతిసమితి యొక్క రక్షణ సామర్థ్యమందలి విశ్వాసము నశించుట వలనే, జాతీయ రాజ్యముల ప్రజలు జాతిసమితి తమ సంఘులను భంగము గలుగకుండ కాపాడగలదను నమ్మకము పోవుటవలనే, మిత్ర భావము గల రాజ్యములన్నియు పరస్పర సంరక్షణార్థము గట్టములగుచు యుద్ధసన్నాహములను చేయుచున్నవని జాతిసమితి పనులను పరిశీలించువారు చెప్పుచున్నారు.

ఇప్పుడు పరిస్థితులు ఘోరమైనవనియు, జర్మని. ఇటలీలను ఫ్రాంసుతో అనుకూల్యము సవరకపోవు పక్షమున అవి జాతిసమితి నుండి చాలించుకొనవచ్చునని సుపరిశీలన దృష్టిగలవారు సూచించుచున్నారు.

స్టేటు కౌన్సిలులో జవాబులు

[illegible]

ఏప్రిలు [illegible] స్టేటు కౌన్సిలులో [illegible] సెలెక్టు కమిటీసభ [illegible] ప్రత్యేక [illegible] ప్రతినిధులు ప్రత్యేకముగ [illegible] [illegible] ప్రభుత్వము [illegible]

[illegible]

కలకత్తా కాంగ్రెసులో [illegible]

సెలెక్టు కమిటీ తీర్మానము

[illegible]

[illegible]

హరిజన సేవ

సెలవులలో విద్యార్థుల కర్తవ్యము

హరిజన పత్రికయందు మహాత్మగాంధీ [illegible] వ్రాసెను.

దేశానవాలులో విద్యార్థిసమితి [illegible] వ్రాసిపంపించిన [illegible] విషయమును [illegible] ముద్రించి [illegible] భోజించిన [illegible] [illegible]

ఇప్పుడు దేశములో ప్రబోధము కలిగినప్పటి నుండి వారపత్రలను మాన్పించితిమి. వారికి మంచి రొట్టెలను పప్పును పెట్టించుచుంటిమి. కాని హరిజనులకు తృప్తికలుగలేదు. మాంసమందు కొంత నెయ్యి, మున్నగు నితర పదార్థములుండును. హరిజనులకు వీనినిచ్చుటకు వీలులేదు. ఇప్పుడొక చిక్కు కల్పించుచున్నది. క్రొత్తపద్ధతి ప్రకారము వారికి రొట్టె పప్పును పెట్టుచున్నను వారు ఎంగిలివిస్తరులనుండి మిగిలినపదార్థముల కొరకు పరుగులెత్తుచునే యున్నారు. అందుచే నిప్పుడేమి చేయవలసి యుండును? మాకు త్వరలో సెలవులనిచ్చెదరు. ఆ సెలవులలో మేము వీరికొరకేమి చేయవలసినదియు దీనితో బాటు మాకు తెలియజేయుడు."

ఆ విలేఖరుడు బయటపెట్టిన చిక్కు నిజమైనదే. వారి [illegible] పరిష్కరింపబడలేదు. వారి [illegible] కాక [illegible] వారు దానికొరకు [illegible] తలంచి [illegible] సంతాపకరముగ నుండును. [illegible] అయితే సితర ప్రాంతములలో [illegible] విద్యార్థులు [illegible] వారు [illegible] [illegible]

[illegible]

[illegible]

౨. హరిజనులు నివసించు ప్రాంతములనన్నిటిని [illegible] శుభ్రపరుపవలయును. వారు తోడ్పడినప్పుడు వారిసహాయము పొందవచ్చును.

౩. హరిజన బాలబాలికలను [illegible] దు రమ్యప్రదేశములకు [illegible] ప్రకృతియందలి సౌందర్యము నెట్లు తెలిసికొని ఆనందింపవలయునో తెలుపవలయును. [illegible] మెట్టుపట్టును గలవానిని తెలిసికొనునట్లు వారికి ప్రోత్సాహము కలిగింపవలయును. వారికిట్టి రుచి కలిగినప్పుడు [illegible] అప్పుడు [illegible] బోధింపవలెను.

౪. [illegible] మహాభారతములలోని [illegible] చిన్న చిన్న కథలుగ చెప్పచుండవలయును.

౫. వారికి చిన్న [illegible]యును భక్షణచేయుటకుకూడ చెప్పవలయును

౬. హరిజన బాలబాలికా [illegible] వుంచుకొనుటను శుభ్రపరచవలయును [illegible] ఆరోగ్యముగ నుండవలయునో వారికి తెలుపవలయును

౭. నిర్ణీత ప్రాంతములలో హరిజనుల స్థితిగతులెట్టున్నవో పరిశీలించి కనుగొనవలయును

౮. హరిజనులలో జబ్బుపడినవారికి చికిత్స చేయవలయును

హరిజనులలో సాధ్యమైనపని కిది మచ్చుగ నుండును. తొందరగ దీనిని వ్రాసియుంటిని. కాని బాగుగ ఆలోచించినచో ఇంతకంటె యెక్కువ విషయము గోచరించుటకు వీలుండును.

ఇంతవరకు హరిజనులకు చేయవలసిన సేవవిషయమై వచించియుంటిని. వారికి వలెనే సవర్ణులకు చేయవలసిన సేవకలదు. అస్పృశ్యతా నివారణ సందేశమును వారికి చాల స్పష్టముగ బోధింపవలయును. సరియైన సంగతులను కరపత్రములందు ముద్రించి పంచిపెట్టుటవలన చాల అజ్ఞానము నశించిపోగలదు. ప్రజలలో నెవరు అస్పృశ్యతా నివారణమునకు సుముఖులైయున్నారో ఎవరు తద్వ్యతిరేకులో కనుగొనుచుండవలయును. వారిని రానిచ్చు పాఠశాలలు, దేవాలయములు, [illegible] తోడుకొనవచ్చిన నూతులు, వారిని రానిచ్చిన [illegible] లేదా వారిని రానియ్యని వాని విషయములుకూడ తెలిసికొనవలయును.

విద్యార్థులిట్లు సవర్ణులతో పని సాగించుటవలన చాల [illegible] కలుగును. ప్రతి విద్యార్థియు తాను జరిపినపనిని ఒక పుస్తకమునందు వ్రాయుచుండవలయును. దానివివరము లందుంచవలయును. సెలవులు ముగిసినపిమ్మట వారందరు జరిపిన కార్యములన్నిటిని టూకీగ వివరించి అస్పృశ్య నివారణ సంఘమువారికి తెలుపవలయును. నేనింతవరకు వ్రాసియున్న సంగతులను [illegible] విద్యార్థి అంగీకరించి [illegible] అంగీకరింపకున్నను నాకు జాబు వ్రాసిన విలేఖరుడును వారి [illegible] సెలవులలో జరిపిన కార్యములు విషయమై నాకు [illegible]

వివిధ వార్తలు

ప్రియురాలి భార్యను చంపిన స్త్రీకి శిక్ష

లేడీ ఒవన్ అను నామె ౧౯౧౫ లో థియడోర్ చార్లెసను ఆయనను పెండ్లాడెను. ఆయన ౧౯౨౭ లో చచ్చినప్పుడు సంవత్సరమునకు ౧౫౦౦౦ పౌనులు ఆదాయము గల ఆయన ఆస్తియంతయు ఆమెకు సంక్రమించెను.

డాక్టరు గాస్టోను అను ఫ్రెంచి పురుషుడు ఆమెతో సంబంధమును వీడ దలచినప్పుడు, ఆమె ఆయన యింటికి పోయి ఆయన భార్యపై [illegible] తుపాకి దెబ్బలను కాల్చెను. గాస్టోనమ్మకు తీవ్రమైన గాయము లయ్యెను. [illegible] గాని అవి తప్పించుకొన జాలదయ్యెను.

ఈ హత్య ౧౯౩౦ జూలైలో జరిగెను. ౧౯౩౧ ఫిబ్రవరిలో ఓవనుకు [illegible] శిక్ష విధింపబడెను. ఆమె యిప్పుడు ప్రత్యేకమైన [illegible] పై ఎక్కడల [illegible] బడెను.

క్రొత్తమారకశక్తి

పొలలో పురుగులను చంపగలదు

ఇపుడొక క్రొత్త మారకశక్తి కనిపెట్టబడినది. ధ్వని పుట్టుటకు కారణము [illegible] లో అణువు [illegible] [illegible] అవి కలిగించుటవలన లొట్టపోనిదు శక్తిని పుట్టింపవచ్చును. ఆ శక్తి [illegible] శక్తి కంటె మించినది.

ఆశక్తి కిరణములను పొలములోని పంటలపై ప్రసరింప జేసినచో ఆ శక్తి హీనమును [illegible] పంటమీద తేలియాడు పురుగులు చచ్చిపోవును. [illegible] పది నిమిషముల తర్వాత చచ్చినవి అని కెనడియన్ నేషనల్ రిసర్చి కౌన్సిలుయొక్క ఫిజిక్సు లాబొరేటరీ [illegible] ఆర్ [illegible] బాయిలు గారు చెప్పుచున్నారు.

పొలములోని [illegible] పురుగులను చంపుటకు అక్కరలేని [illegible] ఉపయోగింప [illegible] కిరణములను [illegible] పుట్టించిలా [illegible] బాయిలు [illegible] చుచున్నారు.

కొలుకుపుండుకు క్రొత్తమందు

నాగుపాము విషము

పారిసులో డాక్టరు [illegible] గారును [illegible] లో డాక్టరు [illegible] గారును, కొలుకుపుండుకు [illegible] చొక్క దాని [illegible] [illegible] యుబగిన [illegible] గ్రంథులు [illegible] ౧౯౩౧ [illegible] [illegible] కమీద [illegible] గ్రంథుల [illegible] నాగుపాము విషముతో [illegible] [illegible] అనేక సందర్భములలో [illegible] [illegible] కనుగొనినారు. [illegible] సందర్భములలో గ్రంథుల యభివృద్ధి [illegible] రోగుల జీవితము కూడ ఎక్కువ ఆయుస్సు కలదిగ నయ్యెను.

పారిసులో పాట్యురు ఆసుపత్రియొక్క [illegible] గ ప్రొఫెసరు [illegible] అంతదూరము ఒప్పుకొనకపోయినను అనేక సందర్భములలో గ్రంథులవలన [illegible] [illegible] చేసిన [illegible] ప్రయత్నములన్నియు విఫలమైనపుడు నాగుపాము విషమును యింజెక్షను చేసిన [illegible] కొంత [illegible] అని చెప్పుచున్నారు.

పెండ్లి ఉంగరము పురుషునిది

న్యూయార్కు స్టేటు కోర్టు తీర్పు

పాశ్చాత్యుల యాచారము ననుసరించి పెండ్లి ఉంగరము పురుషునిది న్యూయార్కు స్టేటుయొక్క [illegible] కోర్టువారు ఆదేవిధముగ తీర్మానించినారు. "ఒకవేళ ఒక పురుషుని పెండ్లిచేసికొనుటకు ఒడంబడిక చేసుకొని [illegible] మరియొకరిని పెండ్లిచేసికొనవలయునని మనస్సును మార్చుకొనినపుడు ఉంగరమును ఆ పురుషుని కిచ్చివేయవలెను." అని జడ్జిగారనిరి.

౭౪ మందికి ఆకాశములో దహనము

బ్రహ్మాండమైన విమానము మండిపోవుట

"ఏక్రాను" అను పది అమెరికా ౧౯౩౧ లో ౧౦౭౫౦౦౦ పౌనులు ఖర్చుచేసి కట్టించిన బ్రహ్మాండమైన విమానము. అంతకు మరియొకటి ప్రపంచములో లేదు.

అది ౧౯౩౩ [illegible] [illegible] మంది మనుష్యులను, [illegible] అధికారులను, [illegible] నుండి [illegible] కొని పోవుచుండగా న్యూజెర్సీ అను సముద్ర [illegible] ౨౦ మైళ్ల దూరమున సముద్రముపై ఆకాశములో [illegible] లేని ఉదయము మండిపోయెను. ఈ విషయమును ఒక జర్మను స్టీమరువ్యాకే అను రేడియో స్టేషనుకు తెలియజేసెను.

ఆనాడు [illegible] సహాయము [illegible] [illegible] అడ్మిరలు [illegible] ఆయన [illegible] గురించి సంరక్షించెను. వారిలో ఒకరు చచ్చిరి. విమానములో నున్న ౭౭ మంది ఎటుపోయినది తెలియుటలేదు.

ఇపుడు అధికారులు [illegible] విమానములో ౭౭ [illegible] ది యుండిరనిరి. వారిలో యిప్పుడు చిక్కినవారు జర్మను ట్యాంకర్లు రక్షించిన ౩ మందియేనని [illegible] [illegible] ది నశించియుండురనియు చెప్పుచున్నారు.

తర్వాత వచ్చిన [illegible] ౭౩ మందిలో ఇద్దరి శరీరములు మాత్రమే కనబడెనని చెప్పుచున్నది. ఈ ఉత్పాతమునకు కారణము సరిగా తెలియుటలేదు. వాయువు మహావేగముగా [illegible] పిడుగుల తాకిడి వల్లను ఉపద్రవము జరిగియుండును [illegible] తలచుచున్నారు. సముద్రసేనల [illegible] అధికారులు ఉత్పాత కారణములను పరిశీలించుటకై [illegible] [illegible] విమానము [illegible] [illegible] రక్షించుట [illegible] [illegible] యాళ్ అమెరికాలో కట్టిన [illegible] పెద్ద విమానములలో [illegible] [illegible] [illegible].

పాటములపై పటపటా

సినిమా [illegible]

[illegible]

భగవాలాని [illegible]

[illegible] తైలము [illegible] మొదలగునవి [illegible]

పంద్రెండేండ్ల బాలుని పడద్రొబ్బుట

కోతి కసితీర్చుకొన్న విధము

ఫరఖాబాదు జిల్లాలోనిది. అక్కడ ౧౨ యేండ్ల బాలుడొకడు ఒక కోతితో తమాషాలు చేయుచుండెడివాడు. అతని తలిదండ్రులు అతనిని యింటిమీదికి పోవద్దని యెంత చెప్పినను వినక అట్లే వాడు వారు లేనప్పుడు యింటిమీదికి పోయెను. అకోతి వెంటనే వచ్చి పిల్లవాని చెయిపట్టుకొని పైకప్పు కొనకు లాగికొనిపోయి అతనిని ఒక [illegible] పడద్రొబ్బెనట. పిల్లవాడు స్మారకము లేక ఆసుపత్రిలో పడియున్నాడు.

నక్కవంటి దిగంబరుడు

„సముద్యత" ప్రకటించుచున్నది. [illegible] ఇప్పుడొక దిగంబరస్వామి గలడు [illegible] [illegible] మహాయోగియని స్త్రీ [illegible]

[illegible]

[illegible] నో!

అబ్బో సుబ్రహ్మణ్యస్వామి!

హరికథ నాటకముల, శ్రోతలభయము

[illegible] ఒకవాడు నాటక [illegible] ఒకసర్పము వచ్చెను. అవాడు [illegible] సుబ్రహ్మణ్యస్వామిగనాట్యమై యుండెనట [illegible] వినుట [illegible] దాని నేమియు చేయక [illegible] అసర్పము [illegible] ఇదగు ఆపిల్లల [illegible] స్వేచ్ఛగా అటునిటు తిరుగసాగెను. అంతట దానికి [illegible] సుఖముగా [illegible] ఎవరిని [illegible].

ఇంగ్లండులోకెల్ల బరువైన మనిషి

జ్యాకిలెవా [illegible] ఈమధ్య చనిపోయెను. ఆయన కప్పటికి [illegible] యేండ్లు. ఆయన ఇంగ్లండులోకెల్ల బరువైన మనిషియని ప్రసిద్ధి. అనేక సంవత్సరముల క్రిందట ఆయనను తూచినప్పుడు ఆయన ౩౮ స్టోనుల బరువుగలిగి యుండెను. సుమారు ౮ సంవత్సరముల క్రిందట ఆయనకు ఒక కాలు విరిగిపోయెను. అయినను మరణ సమయమునకు కొంచెము ముందు ఆయన ౪౧ స్టోనులకు పైగా తూగెను. ఆయన ౬ అడుగులకు పైగా కొంచెము ఎత్తు గలవాడు.

౯ పౌనుల కొక 'జులు' భార్య

డబ్బు ప్రియమైన కారణము వల్ల

ప్రపంచమంతటను డబ్బు ప్రియమైపోయినది. అందువల్ల వస్తువుల విలువలు పడినవి. ఇప్పుడు దక్షిణాఫ్రికా రాష్ట్రములలో [illegible] పనిచేయగల „జులు" ఆడుపిల్ల ౯ పౌనులకు దొరకును. [illegible] ధరలో సగమే. [illegible] స్త్రీలు [illegible] పెండ్లికొనుటకై ప్రయత్నించుచున్నారు

౧౪ మంది విడుదల, పెరల వారిలో ముగ్గురి అరెస్టు

రాజిషాహి కుట్రకేసు

[illegible] తెలియుచున్నది.

సిక్కు ముసల్మానుల తగవు

౧౩ మందికి గాయములు

[illegible] ౧౩ మందికి గాయములయ్యెను [illegible] ఒక ముసల్మాను [illegible] తగవట

పైకారా హైడ్రో యలెక్ట్రిక వర్క్సు

గవర్నరుచే ప్రారంభింపబడుట

మదరాసు గవర్నరుగారగు [illegible] దగ్గర పైకారా హైడ్రో యలెక్ట్రిక వర్క్సు యొక్క ప్రారంభోత్సవము జరిపెను. మదరాసు రాజధానిలో నిది మొదటి హైడ్రో యలెక్ట్రిక స్కీము (జలపాతము నుండి విద్యుచ్ఛక్తి తీయుట) దీనివలన [illegible] జిల్లాలకు [illegible] పట్టణములకు [illegible] శక్తి [illegible] యవచ్చునట. కొద్ది [illegible] దీనివలన ప్రభుత్వమునకు లాభము వచ్చునట

కాంగ్రెసు మహా సమావేశానంతరము

అరెస్టయినవారి యందరి విడుదల

కలకత్తా కాంగ్రెసు మహా సమావేశమును భంగము [illegible] అరెస్టు [illegible] నాయకులను [illegible] బెంగాలు [illegible] తొలగింపబడినవి.

[illegible] కాంగ్రెసు సమావేశమునకు [illegible] ప్రకటించెను.

కలకత్తాలో [illegible] అరెస్టు చేయబడి [illegible] విడుదల చేయబడెను.

స్వదేశీ స్టేషనరీ కావలయునా?

[illegible] ఇండియా పెన్సిళ్ళను, [illegible] పుస్తకములపై [illegible]

[illegible]

(ముఖ్యమైన పెన్సిళ్లకు ఏజంట్లు
[illegible])

స్థానిక వార్తలు

ఉస్మానియా విశ్వ విద్యాలయోద్యోగులకు విద్యకై సెలవులు

(బులెటిను)

హెచ్. సి. యస్. ఆర్ అక్టు నెం ౨౧౧, నోటు ౨ ప్రకారము ఉస్మానియా విశ్వ విద్యాలయోద్యోగులకు వారెంతకాలము పనిచేసినది కూడ లెక్కింపక ఇండియా లోగాని యిండియా వెలుపలగాని వారి చదువుకై మూడు సంవత్సరముల వరకు సెలవిచ్చుటకు ఉస్మానియా విశ్వవిద్యాలయముయొక్క కౌన్సిలుకు అధికార మీయబడినది.

సెటిల్మెంటు ఆఫీసుకు ఏరుకొనబడినవారు

ఈక్రింద తెలుపబడినవారు మ. ఘ. వ. నిజాం గారి ప్రభుత్వములో ఈ సంవత్సరము సెటిల్మెంటు ఆఫీసుకై ఏరుకొనబడినారు

మౌల్వీ వాలి మహసీనుసాహెబు ... తాలూక్దారు బీదు డివిజను, మౌల్వీ మహసేను ... ఖాన్, తహశీల్దారు తాలూకా ..., మౌల్వీ సయ్యద్ అజీజ్ హుసేను తహశీల్దారు తాలూకా పటోరి మౌల్వీ ముస్తఫా అలీఖాను, అసిస్టెంటు తాలూక్దారు, ... డివిజను మహ్వీ బక్షీరుద్దీను అహమ్మదు, తహశీల్దారు, తాలూకా ...గోలా, మౌల్వీ మహమ్మదు ఉమర్ ఖాన తహశీల్దారు ఉస్మానాబాదు మౌల్వీసయ్యద్ శరాఫ్ హుసేను, తహశీల్దారు, తాలూకా ... మౌల్వీ ... ఖాను, తహశీల్దారు, తాలూకా మహబూబాబాదు, మౌల్వీ సయ్యద్ నిజాముద్దీను తహశీల్దారు తాలూకా మహాదేవపూరు మౌల్వీ సిరాజుల్ హకు, తహశీల్దారు, తాలూకా ...రా.

గద్వాల మేజిస్ట్రేటు మరి రెండేండ్లు

హైకోర్టువారి శిఫారస్సు ననుసరించి, గద్వాల సంస్థానమందు మేజిస్ట్రేటు అయిన గండేరావుయొక్క ఉద్యోగకాలము ౧౩౪౨ వ ఫసలీ ఖుర్దాద్ ౭ వ తేదినుండి ౧౩౪౪ వ ఫసలీ ఖుర్దాద్ ౬ వ తేదివరకు అనగా మరి రెండేండ్లు పొడిగింపబడినది.

హైకోర్టువకీలు జూనియరు వకీలగుట

హైదరాబాదు హైకోర్టు వకీలగు మౌల్వీ అబ్దుల్లా షాహ్, బి. ఏ., యల్. యల్ బి. గారు ౧౩౪౨ ఫ॥ ఆర్దిబెహష్తు ౧ వ తేదినుండి మ. ఘ. వ. నిజాం ప్రభుత్వముయొక్క భూమ్యాదాయ శాఖకు జూనియర్ వకీలుగా నియమింపబడిరి జీతము నెలకు రూ ౨౫౦ లు.

మెహ్దీ అలి మీర్జాకు శాశ్వతోద్యోగము

మెహ్దీ అలి మీర్జాగారు ౧౩౪౨ వ ఫ॥ ఆర్దిబెహష్తు ౧౦ వ తేదినుండి మ. ఘ. వ. నిజాం ప్రభుత్వమువారి వాణిజ్య పరిశ్రమల శాఖలో కార్ఖానాలను తనిఖీ చేయుటకు శాశ్వతముగ ఇన్స్పెక్టరుగ నుండగలరు

...రి మేజిస్ట్రేటుకు లవ తరగతి మేజిస్ట్రేటు పని

(బులెటిను)

... మేజిస్ట్రేటు అగు రాజా ...దేవగిర్జిగారు ౧౩౪౨ వ ఫసలీ ఖుర్దాద్ ౩౧ వ తేది నుండి ౧ వ తరగతి మేజిస్ట్రేటు అధికారముల నియబడెను.

ఉద్యోగములో ఎక్కువ పదవి

(బులెటిను)

మ ఘ వ నిజాంగారి పై ... డి శాఖలో రాయచూరు డివిజనుకు డివిజనలు యింజినీరగు యం యల్ సాబేరియూసఫ్ గారు ౨౦-౮-౧౩౪౨ ఫ॥ నుండి యగ్జిక్యూటివ్ యింజినీరు గ్రేడుకు మార్చబడిరి

ముల్కీభాషా పరీక్ష ఫలితములు

(బులెటిను)

౧౩౪౨ వ ఫ॥ ముల్కీ భాషా పరీక్ష ఫలితములలో క్రిందివారు గెలిచిరి.

మరాఠీ విద్యార్థులు —...క రావు, మహబూబుఖాను, గంగాధర్, మహమ్మద్ జాఫరుద్దీన, ...గారామ్, అప్పారావు.

తెలుగు విద్యార్థులు — సయ్యద్ బిషరత్ హుసేను, మహమ్మద్ అబ్దుల్ ఇలాహి

ప్రొబెషనరు తహశీల్దారులు

(బులెటిను)

అష్రఫ్ సయ్యద్, పి. వెంకట్రావు నాయుడు, అబ్బాస్ సయ్యద్ అబ్దుల్ గఫర్, పాగ్రెసటో మాధవరావు, ...ల్లాఖాను — ఈ ...యేటులు ౧౩౪౨ వ ఫసలీ ఆర్దిబెహష్తు ౫ వ తేదినుండి మ. ఘ. వ. నిజాముగారి సెటిల్మెంటు శాఖలో ప్ర... తహసీల్దారులుగను, డెప్యూటి అసిస్టెంటు సెటిల్మె... ...సర్లుగను నియమింపబడిరి

శనివారపు శనివేధలు

(...)

... ... రాత్రిము మహారాజ్‌గంజిలో పెద్ద జనులకు... ... ... వారి ఎట ... డ్రైవరు ఎవ బండి ... ఎదురుగా వచ్చుచుండిన యొక బండియొక్క ఎద్దు బెదరి బండివాడెంత యత్నించినను ఆగక ... బండితీసికొని పోయి మోటారుపై పడవేసెను. మోటారు వెనుక భాగమందలి కుడి చక్రము పాడైపోయెను ఇన్నూరు రూపాయలు నష్టము.

ఆనాడు రాత్రి అదే వీధిలో రామకిష్టయ్య అను వర్తకుని అంగడిలో దొంగతనము జరిగెను కిష్టయ్య ఎప్పటివలె అంగడివచ్చి పరీక్షింపగా ... రూపాయలు కనబడలేదు. పైన కన్నము మాత్రము కనబడెను. పోలీసులకు రిపోర్టు చేయబడెను

ప్రకటన

మా పత్రికకు క్రింద దెలిపిన స్థలములలో విలేఖకులు కావలెను —

మహబూబునగరు	గద్వాల
వరంగల్లు	అమరచింత
కరీంనగరము	వనపర్తి
మెదకు	కొల్లాపురము

వివరములకు వ్రాసి కనుగొనుడు.

సంపాదకుడు

గోలకొండ పత్రిక

శ్రీముఖనామ సం|| చైత్ర బ|| ౭

బుధవారము

సత్యమును మెచ్చిన మంత్రి

ఉదకమండలములో గణేశ దేవాలయము నకు శంకుస్థాపన జేయుటకై హిందువు [illegible] నింపగా ఆనందముతో [illegible] సర్ మీర్జా ఇస్మాయిల్ మహాశయుని [illegible] చుకొనిన మైసూరు సంస్థానము గొప్ప అదృష్టము గలదని చెప్పవచ్చును. సర్ మీర్జా ఇస్మాయిల్ గారియందు విద్య నిజముగా ప్రయోజనము గల్గి నదని చెప్పవలయును. శంకుస్థాపనోత్సవ సమయమున మైసూరు దివానుగారు గావించిన యుపన్యాసము శ్రోతల హృదయములనే గాక [illegible] కుల హృదయములను కూడ ప్రేమపాశముచే పరిపూర్ణ మొనర్పజాలియున్నదని మావిశ్వాసము. సత్యమును మెచ్చగల శుభగుణము నీయన్ని విద్యా సంస్కార ఫలితమైనది. సర్ ఇస్మాయిలు గారు సత్యమును సహించుటయేగాక మెచ్చను గూడ మెచ్చినారు. సత్యము మెప్పుపొందిన చోటు ప్రేమకు స్థానమగును.

కొందరికి గాంధిమహాత్ముని మొగమైనను జూడ కొనవలెనన్నను ద్వేషించుట [illegible]నది. మైసూరు దివానగు ఇస్మాయిలుగారు మహాత్ముడు హరిజనుల నుద్ధరించుటకై చేయు సేవను మహోపకారము ప్రశంసించిరి. హరిజనోద్ధరణముచే హిందూమతమునకు యొక్క ఉత్తమ తత్త్వము స్థిరమగునని, హిందూమతము క్షేమముగ నుండుటవలన ఇండియా అంతయు క్షేమముగ నుండునని [illegible] మీర్జాగారిని ప్రకటించిన [illegible] భావము, [illegible] ప్రతి భారతీయుని ఆవేశించు నెడల భారతభూమి అచిరకాలములో మహోత్కృష్టమును [illegible] నేనటకు

సంశయములేదని మా అభిప్రాయము. తక్కిన మతములను దూషించి తమ మతమునే, నమ్మకపోయినను, అందరిచే బలాత్కారముగ అవలంబింప చేయ జూచువారికి మీర్జాగారి మహావాక్యము పశ్చాత్తాపము కలిగించ వలయును

సర్ మీర్జా ఇస్మాయిల్‌గారు మహమ్మదీయులే యైనను హిందూ మతమునుగూర్చి వారు గావించు సంస్తవమును చూడుడు. విద్యాసంస్కృతబుద్ధులై సత్యమును గౌరవించుటకు తగినంత సహనభావముగల వారుగాని మీర్జాగారి అభిప్రాయమును ఎదిరింపరు. హిందూ మతము పరమతస్థులను తన చంకకు [illegible] వారిని బలాత్కరించునది కాదు. హిందూమతము విశ్వసించువారు పరమతములను దూషించక గౌరవింప గల్గుటయే హిందూమతము యొక్క విశేషము. తన మతమును నమ్మి పరమతస్థులను సహింపవలసినదని [illegible] యున్నచో అది [illegible] అది మతమని అనిపించుకొనుటకే తగదు. మైసూరు దివానుగారి నమ్మకము. [illegible], దేవాలయములపేరు పెట్టియు, మసీదుల పేరు పెట్టియు పరస్పర రక్తపాతములకు [illegible] హిందువులుగాని మహమ్మదీయులుగాని [illegible] చదువవలసి ఫలమును పొందవలెనని చెప్పవలసియున్నది. మహమ్మదీయుల మసీదుల యెదుట హిందువులు వాద్యములు [illegible] కూడదు అను విధిని వారి మతము చేయు [illegible] మేము తెలపజాలము అది యెట్లున్నను హిందూమతము దేవాలయములవద్ద మహమ్మదీయులు తమ వాద్యములను [illegible] నటలేదు. ఒక మసీదు యెదుటగాని దేవాలయము యెదుటగాని వాద్యములను వాయించుట [illegible] విషయములో ప్రభుత్వమువారి [illegible] న్యాయశాస్త్రము ఆధారముగ నుండవలెను. ప్రజలు యెవరుగాని ఉపయోగించుటకు హక్కుగల వీధిలో వారు సాధారణముగ ఉత్సవములను జరుపుకొనుటకు అభ్యంతరము కలిగింపబడరాదు. అట్టి యభ్యంతరము కలిగించువారినుండి ప్రభుత్వమువారు శాంతిని కాపాడవలసి యున్నది. అట్లుగాక బలవంతులని చెప్పి ప్రజల హక్కులకు భంగము కలిగించిన వారికే అనుకూలముగ ప్రవర్తించుటవలన ఆ ప్రభుత్వము యొక్క శక్తియందు ప్రజలవిశ్వాసము నశించును

అట్లనుటచే ఉపద్రవమును సూచించుట మాతలపుగాదు. సర్ మీర్జా ఇస్మాయిల్ గారి నిష్పక్షపాతబుద్ధి ప్రతి ప్రభుత్వమును ఆవేశింపవలెను. మహమ్మదీయుల మసీదుల దగ్గఱకుబోయి తమవాద్యము లందరిచే నేర్పవలెనని హిందువులకు అభిప్రాయమే లేదు. కాబట్టి, గతమును గతముగ తలచి హిందూ ముసల్మానులు ఒకరొకరి మతములయందలి గుణముల గ్రహించి ప్రేమతో భావి [illegible] లన్నదిచెదరుగాక ఉదకమండలములో సర్ మీర్జా ఇస్మాయిల్ మహాశయుడు శంకుస్థాపనచేసిన గణేశ దేవాలయమునందే మనము ఈ మతము లో ఈ పరిస్థితులలో పుట్టవలెనని కోరుకొనుటలేదు మనము పుట్టినపుడు మనకు ఏర్పడిన ప్రకృతిసిద్ధ గుణములు మనము కోరినవి కావు మంచిగాని, చెడుగాని, అవి దర్యాత ఎప్పుడో ముందే వేయబడినవి. అందువల్ల వేర్వేరు మతముల నవలంబించిన వారమైనను మనము ఒకరి నొకరు సోదరునివలె జూచుట ముఖ్యము కాదా?” [illegible] హిందూ ముసల్మాను ప్రేమ సందేశము [illegible] నిర్విఘ్నముగా జయించు గాక!

—

పవర్గాటుబడి బహుమతులు

(బులెటిను)

[illegible] వారి ఉన్నత పాఠశాల [illegible] బహుమాన ప్రదానోత్సవము యీసారి [illegible] తేదీ సాయంత్రి మునుగంటలకు హాలోం [illegible] జుల్కదర్ జంగ్ బహద్దరుగారి యధ్యక్షత్వ [illegible]

—

హైదరాబాదు బజారుధరలు

—

[illegible] ౩౩ ఏప్రిలు ౧ వ తేది

—

(హైదరాబాదు బులెటినులోనుండి)

[illegible] (ప్పి)	పల్లాంకి	౧౬-౧౨-౦
(నగంబప్పు)	"	౧౩-౧౫-౦
[illegible] కొత్తవి	"	౧౨-౧౨-౧
( ) పాతవి	"	౧౩-౯-౧
[illegible] కొత్తవి	"	౧౪-౦-౦
(") పాతవి	"	౧౩-౧౨-౧
[illegible] కొత్తవి		౧౧-౦-౦
పాతవి	"	౧౩-౧౧-౧
[illegible]	"	౬-౦-౧
[illegible]ప్పు	"	౧౦-౦-౧
[illegible]	"	౯-౦-౦
[illegible]		౧-౨-౧౧
[illegible]	"	౯-౪-౧
[illegible]		౧-౨-౧
[illegible]		౯-౨-౦
[illegible]		౧-౨-౨
[illegible] (కొత్తవి)		[illegible]
(పాతవి)		[illegible]
[illegible]		౧౪-౧౪-౦
[illegible]		[illegible]
[illegible]		[illegible]
[illegible]		[illegible]
[illegible]		[illegible]
కొత్త చింతపండు		[illegible]
[illegible]		[illegible]
[illegible]		[illegible]
[illegible]		[illegible]
[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible] (౪౧ శేరు)	[illegible]

పల్లెటూరి ప్రజల నివేదనము

అస్పృశ్యతా భేదములేని అన్న ప్రదానము

భారతి భజనమండలి, వేమ్వారు

(ఒక విలేఖరి)

ఇచ్చటి పెద్దమనుష్యుల సహాయముచే శ్రీముఖ నామ సంవత్సర చైత్ర శు॥ ౯ గురువారము మంగళవారము శ్రీ హనుమజ్జయంతి యుత్సవమున్ను, సప్తాహమున్ను ప్రారంభమైనది. చైత్ర శు॥ ౧౫ రోజు సమాప్తి కావలెను. ప్రతిరోజు వాల్మీకి రామాయణ పారాయణయు, నాటి పురాణ శ్రవణమున్ను హరికథ కాలక్షేపమున్ను, భజన మొదలగు కార్యక్రమములున్ను, బ్రాహ్మణులు మొదలుకొని హరిజనులవరకు ఎట్టిభేదము లేక అన్నప్రదానమున్ను, వేరుగ ఇట్టి యుత్సవమును తిలకించుటకై వచ్చియున్న చుట్టుప్రక్కల గ్రామవాసులకు అంత్య పూజ సమ్మానమున్ను, యిది యింతవరకు ఎట్టి లోపములేక జరుగు చున్నది.

వైదికధర్మ ప్రచారక మండలి తృతీయ వార్షిక సభ

(స్వకీయ విలేఖరి)

నల్లగొండ ౨-౭-౪౨

నల్లగొండయందున్న రామాలయములో సభకై ఏర్పాటులు చేయబడెను. ఆవరణ మంతయు వివిధ రంగుల పతాకములచే అలంకరింపబడెను. ఒక భాగమున ఉపన్యాసవేదిక నిర్మించి అలంకరింపబడెను. స్త్రీలకు ప్రత్యేకస్థలము ఉంచబడెను. ౧ ఘంటకు స్వాగతాధ్యక్షుల నాయకత్వమున ఒకటి గంటలకు ప్రత్యేక మోటారులో శ్రీ పండిత రామచంద్రరావు గారును, శ్రీ మునిస్వామి నాయుడు గారును విశ్వనాథ రామసింగుగారును విచ్చేసిరి. మార్గ మధ్యమున మోటారు చెడిపోవుటచే బహుకష్టములనొంది మధ్యాహ్నము రెండు గంటలకు నల్లగొండ చేరిరి.

సాయంత్రము ౫ గంటలకు శ్రీ లింగుగారి భజనతో శ్రీ స్వామి మనరాజ శాస్త్రిగారి వైదిక ప్రార్థనతోను పండిత రామచంద్ర ఉపన్యాసము ప్రారంభింపబడెను. శ్రీ పండితుగారు ధర్మశాస్త్రమును గురించి వివిధోపమానములతో చక్కగ గంభీరముగ ఉపన్యసించిరి. రాత్రి ౯ గంటలకు ఉపన్యాసము పూర్తి కాగా సభ విరమింపబడెను.

౧ ఖుర్దాదున సభల సాయంత్రము ౫ గంటలకు భజనతో సభ ప్రారంభింపబడినది. స్వామిజీగారు అస్పృశ్యతను గురించి అరగంటకాలము ఉపన్యసించిరి.

శ్రీయుత బి. కిషన్ రావుగారు దానిని తెలుగులో అనువదించి ఉర్దూ భాష తెలియనివారిని సంతోషపరచిరి. తరువాత శ్రీ పండితుగారు వర్ణవ్యవస్థను గురించి నిన్నటిరోజు అసమాప్తముగా వదలిన విషయమును ఒక గంటకాలము ఉపన్యసించిరి. ఆ పిమ్మట అరగంటకాలము అస్పృశ్యతను గురించి బహు యుక్తియుక్తముగా బోధించిరి. శ్రీ బి కిషన్ రావుగారు పండితులకును, శ్రోతలకును కృతజ్ఞతా వందన మర్పించుటతో, సభ సమాప్తమాయెనది.

వచ్చిన అతిధులకు భోజనాది సౌకర్యములను జి. నాగోజిగారు బహుశ్రద్ధతో యొనర్చిరి.

స్థానికోద్యోగులును, చుట్టుప్రక్కల గ్రామాదులనుండి కొందరును సభకు విచ్చేసిరి. కాని ఉపన్యాసము ఉరుదూలో జరిగినందున పల్లెటూరి ప్రజలు నిరుత్సాహముతో వెడలిపోవలసి వచ్చినది. రాబోవు సభయందైనను పల్లెటూరి ప్రజలు లాభము పొందు ఏర్పాటు సమావేశకులు చేసిన బాగుండును. వేయిమంది ప్రజలు సభ యలంకరించిరి. సభ జయప్రదముగా నెరవేరినది.

శ్రీ జటప్రోలు మహారాణీగారి శ్రీశైల యాత్ర

కొల్లాపురం, ౨౬-౪-౩౮:—

శ్రీ శ్రీ జటప్రోలు మహారాణీగారు శ్రీ మహారాజా వారి శ్రద్ధతోను, ౭౦ మంది పరివారముతోను శ్రీశైలయాత్రకై మార్చి ౨౬ తారీఖున బయలుదేరిరి. అచట శ్రీశైలేశ్వరుని వివిధ భూషణాలంకారములతో నలంకరించుటయే కాక అనేకమంది చెంచులకును, సాధువులకును విరివిగ అన్నదానము చేసిరి. గొప్పవారు యిటువంటి క్రియలలో గొప్పతనము చూపవలెను. శ్రీ రాణీగారు యాత్రలు సేవించుటలో గొప్ప విశేషము కనబరచుచున్నారు. సామాన్యముగ తీర్థయాత్రలు సేవించుటకు గొప్ప శక్తియున్నప్పుడు నెమ్మదిగా సేవించి యాత్రాఫలము లభించుచున్నది. మహాపుణ్యము చేసినవారే నిర్విఘ్నముగ పోగలరని యెరుగుదురు. యీ యాత్రానంతరము సెలవిచ్చిన మాటలను బట్టి క్షేత్రమహిమను మహాత్మ్యమును వారు ఎరుగుదురనే యున్నవారు. భద్రాచల యాత్రలో శ్రీ రామస్వామివారి యాలయము చుట్టును విద్యుద్దీపములు స్థాపించిరి. తిరుపతి యాత్రలో శ్రీ వెంకటేశ్వరస్వాములకు నగలెన్నియో సమర్పించి వందలకొలది సాధువులకు అన్నదానము చేయుటయేగాక వేలకొలది రూప్యములు వెచ్చించిరని పత్రికా ముఖమునసే శ్రీవారి కీర్తిలోక విదితమైనది.

రాజ్యపాలన కళానిపుణులై లోకోపకారార్థమై పాటుపడుచుండెడి దేవబ్రాహ్మణ భక్తిగల శ్రీ మహారాణీగారికి, యిట్టి సత్కృతులెన్నియో చేయుచు బీదసాదల గనిపెట్టి పోషించుటకుగాను, చిరాయురారోగ్యములు పరమేశ్వరుడు ప్రసాదించు గాక.

రాను సుబ్బారాయుడు బి. ఏ.

రామదాసు నాటక ప్రదర్శన ప్రశంస

వైరా ప్రాజక్టు: ౩-౭-౪౭:—

గతరాత్రి సుమారు ౯-౩౦ గంటలకు మాయూరి స్వాతంత్ర్య సమితివారు రామదాసు నాటకమును ప్రదర్శించిరి. ప్రదర్శనము మనోహరమై ప్రేక్షక జనానంద సంధాయకమై యొప్పెను. శ్రీయుత కొండబోలు వెంకయ్య చౌదరిగారు రామదాసు పాత్రను ధరించిరి. వీరి నటనాకౌశల్యము కొనియాడ దగినది. హృదయాంతర్గతమైన భావోద్రేకమును ప్రేక్షక జనాహ్లాదకరముగా ప్రదర్శించు సమర్థులు. పాత్రధారణ కుచితమైన యవయవ సౌష్ఠవము అవయవ సౌష్ఠవమునకు మిన్నయగు భావనాబలము, ప్రేక్షక జనవశీకరణ సాధనమగు గాన పటిమ వీరిప్రదర్శనమున కెంతయు వన్నెపెట్టినవి వారియైహికతుచ్ఛ సుఖలంపటత్వ విముఖత, స్వార్థ పరిత్యాగమహిమ, నిస్తులదాసపరతంత్రత, నిర్మల శ్రీరామచంద్ర చరణకమల రసాస్వాదన తత్పరత్వము, కష్టసహిష్ణుత, క్షమాగుణసంపత్తి ప్రేక్షకుల హృదయ ముద్రితమైనవనుట యతిశయోక్తి గాజాలదు. కబీరు పాత్రనుధరించిన శ్రీయుత దాసు వేంకటరామయ్య చౌదరిగారి మధురతర గాన మత్యద్భుతము చౌదరిగారు 'కహాఁ' యని గొంతెత్తి సారంగరాగ మాలాపించినపుడు వారి కంఠమాధుర్యముచే ప్రేక్షక జనహృదయములు భక్తిజ్ఞాన వైరాగ్య మగ్నమయ్యెను. అహా మక్బూల్ పాత్రధారి శ్రీయుత ఎ. వి. ఎస్. రామారావు పంతులుగారి హాస్య ప్రదర్శన మద్భుతము. వారి నోటినుండి వెడలు ప్రతియొక మాటకును కడుపు చెక్కలగునట్లు నవ్వనివారు లేరు, శ్రీయుత ఎలమంచి జగ్గయ్యగారి చాందీపాత్ర కొనియాడదగినదై యున్నది. ఆకనుబొమ్మల మెరుపులను అమంద గమనమునను అసమాన సౌందర్య తేజోవిరాజిత యైన సౌభాగ్యమునను, అయసమానమంజుల వాగ్విలాసములను యచ్చెరువందని వారుండరు. సమస్తులైన తక్కిన పాత్రధారులును తమతమ పాత్రల కడునేర్పుతో పోషించుకొనిరి.

వెనుకబడియున్న నాట్యకళ నభివృద్ధి పరుప సంకల్పించిన శ్రీ స్వాతంత్ర్య సమితివారికి ప్రజలందరును తోడ్పడి వారిని ప్రోత్సహింతురుగాక. ఇంతవరకును తమకు వేసైన సాయమునంతయు నీ సమితి పురోభివృద్ధికి శక్తివంచనలేక తోడ్పడుచున్న నాట్యకళాభిమానులగు శ్రీమాన్ దొరగారికిని. వైరా ప్రాజెక్టు కార్యాలయముగాని పబ్లిక్ వర్క్సు సీనియరు గారగు పి. ఆర్. నాగేంద్రరావు నాయుడుగారికిని యీ సమితి సభ్యులు చాలా కృతజ్ఞులై యుండవలసి యున్నది జగన్నాటక సూత్రధారి సమితివారి కాయురారోగ్యముల ప్రసాదించి రక్షించుగాక.

(ఒక ప్రేక్షకుడు)

క్రొత్త పటేలుగారి న్యాయదృష్టి

పట్వారికి హెచ్చరిక

(ఒక విలేఖరి)

నల్లగొండ తాలూకాలో చేరిన కర్వాను అను నీ గ్రామమందు యికారస పటేలు పట్వారీలు రైతులపట్ల లేని పోని అపరాధములను వసూలు చేయుచుండినందున రైతులు చాల కష్టపడుచుండిరి. ౧౩౪౭ వ ఫ॥ నుండి మహారాజ శ్రీ. కె. వెంకటకృష్ణారావుగారు పటేలు అధికారమునకు వచ్చినతరువాత యిట్టిచోటి దురాచారములు అణచబడెను. వీరు వచ్చిన తరువాత ఒకసారి పట్వారిగారు కర్షకులు అని రైతులవద్ద కొంతసొమ్ము వసూలుచేయగా, పటేలుగారు దానిని తిరిగి రైతుల కిచ్చివేయవలసినదని పట్వారితో చెప్పెను. పట్వారి తనగతి మామూలని వాదింపగా యింతకుముందు మామూలుగ నుండినను యిప్పుడట్లు చేయ వీలులేదని ఖండితముగ చెప్పె

పూడినబావిని ఉద్ధరించుట

నల్లగొండ తాలూకాలో చేరిన కర్వాను అను గ్రామమున రండు దేవాలయములు కలవు అందు అంజనేయ దేవాలయము వద్ద ఒకబావి పూడియుండెను. అది త్రవ్వించినవారు మ॥ రా॥ శ్రీ బుశిరెడ్డి రామారెడ్డిగారు ఇపుడు గ్రామపటేలుగారు ప్రోత్సహింపగా, రామారెడ్డిగారి కుమారుడగు హనుమంతరెడ్డిగారు ఆబావిని బాగుచేయించుటకు పూనుకొనినారు.

కేంద్రసంఘ సమాధానమేమి?

మఖలోపుట్టి పుబ్బలోఅంతరించుట

గోకినేపల్లి గ్రంథాలయముపై అధికారచర్య

ఇటీవల చ ౧౭-౫-౪౭ వ దినమున ఖమ్మంతాలూకా గోకినేపల్లియను గ్రామమునందు గ్రామస్థులొక గ్రంథాలయమును స్థాపించినట్లు ప్రకటింపబడినది విని యుంటిమి. ఆ యుత్తరక్షణమే గ్రామోద్యోగులు ముగ్గురు పంచెములు వేసికొనినట్లు ప్రత్యేక ప్రత్యేకముగా తాలూకా తహసీల్దారు గారి కచేహరీకి తెలియజేసిరి. ఆవెనువెంటనే, తహసీల్ కచేహరినుండి అభాషానిలయాధ్యక్షులకును, కార్యదర్శులకును కార్యనిర్వాహక వర్గమునకును హాజరు ఆయి జవాబు చెప్పుటకై నోటీసులపైనోటీలును కాబడినందునకొరకు తాలూకాలో హాజరుఆయినను చెప్పిచీవాట్లు నిరి యీసంగతి తెలిసి గ్రామాంతరము వెళ్లివచ్చిన యధ్యక్షుడును సహాకార్యదర్శియు విని కంపితులై తహసిల్దారుగారు వారా గ్రామమునకు విచారణ దినమున వెళ్లి నిలయమును మూసివేసినట్లును తాము తమపదవులను విసర్జించినట్లును, విజ్ఞప్తి వ్రాసి దాఖలు చెసిన వారిరిదానిపైన తహసీల్దారుగారు వారివెరెంగినవారితో ధృవపరుచుకొనినట్లు వ్రాసి తను ఖిసలులో కట్టుకొనినట్లు చెప్పుకొనుచుండగా వినవలసి వచ్చినందుకు మిక్కిలి చింతిల్లుచున్నాము

ఈవిధముగా విద్యావ్యాప్తికి సంబంధించిన భాషానిలయములను గూడ స్థాపించుకొననీకుండ యీ అధికారులకిట్టి ప్రజాసామాన్యము యొక్క విద్యా ప్రబోధముల కవరోధములగుటలో ఏరూపమున ప్రభుత్వాజ్ఞలను పాలించి స్వధర్మ నిర్వహణ సారులై ప్రభుత్వమునకును ప్రజలకును హితవ్రతులగుచున్నారో బోధపడకున్నది

మొత్తముమీద ఈవిధముగా అధికారి యొక్క వలన యీనిలయము మఖలోపుట్టి పుబ్బలో యంతరించినదయ్యెను ఇకముందు భాషానిలయ స్థాపనలు కూడ దోష స్థానములుగా పరిగణింపబడు యెడల విద్యాభ్యాసము వలన ఫలమేమియో తోచదు.

నిజాం రాష్ట్ర ఆంధ్ర కేంద్ర సంఘము వారు గ్రంథాలయములను వర్తక సంఘములను రైతుసంఘములను స్థాపించుమ ప్రోత్సాహక లగుచుండుట వలన స్వగ్రామమునందు దిద్దివర్తక రైతుసంఘమును స్థాపించియుండిరి దానిపద్ధతుల మహాఘనత కెందిన రాజాగారికి నిరుడు నాల్గవందు కానకాలపు మాగాణికిస్తును తగ్గించినందులకు కృతజ్ఞతా సభ సెప్పియుండిరి అయినట్లు యీ సంఘముగూడ యధికారుల పత్తిడికి గురియై చిందరవందర గావింపబడిన దినది మాడజాడే కేంద్రసంఘ ప్రబోధ స్థాపనలు ప్రభుత్వాధికారుల కనుమానకళంకల కాస్పదము అగుచున్నట్లున్నవి యిందువలన నీలాటి సుప్రతిష్ఠాపనలు భయంకరములై తోచబడు చుండుట వలన నిర్మూలన హేతువు లగుచున్నందుకు కేంద్ర సంఘమువారు యెట్లు సమాధాన సమర్థనల చేసికొందురో వినగోరెము

ఇట్లు
కోకంచి చక్రధరరావు

సర్ మీర్జా ఇస్మాయిలుగారు గణేశదేవాలయమునకు స్థాపన జేయుట

అశోమా తెలియుచు

తెల్ల కాగితము గూర్చి మహాత్ముని అభిప్రాయము

తెల్లకాగితము గూర్చి మా యభిప్రాయము [illegible] తెలియజేయవలసినది మహాత్ముడు కోర [illegible] బ్రిటిషు [illegible] జగ్గమున [illegible] గాంధీ మహాత్ముడు రాజ ప్రతినిధిగారి [illegible] తెల్లకాగితము [illegible] ప్రకటించుచున్నది

మీ టు నేస్తుల జమానతు విడుదల

హైకోర్టులో వారము ప్రారంభమగుట

మీరటు కుట్రకేసులో [illegible] విడుదల [illegible] హైకోర్టు [illegible] సురేమానుగారి [illegible] ఉస్మాన్ [illegible] హైకోర్టు జడ్జిగారు [illegible] లాహోరు [illegible] వ్యాజ్యము [illegible] ముద్దాయిలు [illegible] ఆనేక విచారణ [illegible] ఏడాది [illegible] హింసపడిన [illegible]

కమిషన్లలో ఇండియా సంగతులు

భర్తృల ప్రశ్నలకు ఇండియా కార్యదర్శిగారి జవాబులు

అండమాను లకు ఎగుమతు [illegible]

నాటకుంది [illegible] పంపబడిరి [illegible] పంపబడిరి

[illegible]

[illegible]

యర్వాడా [illegible] కేసు [illegible] హెచ్చరిక [illegible] బొంబాయి [illegible]

"పరమత సహనము హిందూమత ప్రసిద్ధము" అని ప్రశంసించుట

గాంధీ మహాత్ముని హరిజనసేవను కొనియాడుట

[illegible] హిందూ [illegible] దేవాలయమునకు [illegible] మైసూరు [illegible] దివానగు సర్ మీర్జా ఇస్మాయిలుగారు శంకుస్థాపన చేసిరి. [illegible] దేవాలయము లోనికి [illegible] ఉపన్యసించిరి. "అతిత్వర [illegible] ప్రయోజనము లేదు [illegible] సాంఘిక విషయము, మత సంబంధము లును అగు అనేక విషయములలో [illegible] సహనము [illegible] తెలుపుచున్నది [illegible] శ్రేష్ఠమైన [illegible] ప్రయత్నించుట యు మాత్రమే [illegible] ముఖ్యము." అని దివానుగారు చెప్పిరి. గాంధీ మహాత్ముడు సర్వసమయము హరిజనులకు [illegible] ఒక మహోపకారము [illegible] ప్రయత్నములు [illegible] హిందూమతము యొక్కయు, అందువల్ల ఇండియా యొక్కయు భవిష్యత్తునందు ఆదర ముగల ఎవరైనను మహాత్ముని ప్రయత్నములకు గొప్పవిజయము కలుగగోరుదురని చెప్పిరి.

"హిందూమతము పరమతస్థులను [illegible] ప్రయత్నించక [illegible] తృప్తి బొందియుండును. కనుక అనేకతర [illegible] పరమతసహనము హిందూమతప్రసిద్ధమైనది. [illegible] [illegible] లేదు.

[illegible] నా అభిప్రాయము. [illegible] మీర్జాగారు [illegible] మైసూరు [illegible] హిందువేయైనను [illegible] నాకిని అనేకవిధముల సహాయముకూడ చేయుచున్నారని చెప్పిరి.

హిందూ [illegible] [illegible] న్యాయము [illegible] గ్రహించినయెడల [illegible] ఈ కేసులో ఈ [illegible] కొరియుండలేదు

[illegible] సంస్కృతము [illegible] అంటరానితనము [illegible] అవలంబించిన [illegible] మనము [illegible] ముఖ్యము [illegible] దేవాలయము [illegible] హిందూ మతముయొక్క పవిత్రతను శాశ్వతముగా [illegible] చుండగలదని కోరుచు భగవంతుని ప్రార్థించుచున్నాను" అనిచెప్పి ఉపన్యాసము ముగించిరి.

దివానుగారికి ప్లీడర్ల రాయబారము

మైసూరు న్యాయ పరిపాలనము

మైసూరు సంస్థానముయొక్క దివానగు సర్ మీర్జా ఇస్మాయిలుగారును, ఇప్పుడు ప్రధాన న్యాయాధిపతియగు [illegible] మైసూరు ప్రభుత్వముయొక్క ప్రధాన కార్యదర్శియు ఏప్రిలు [illegible] తేదినాడు కార్యదర్శి [illegible] గొప్ప ప్లీడర్ల రాయబారమును అంగీకరించిరి. హైకోర్టు [illegible] విచారింపబడక [illegible] జడ్జిని నియమింప [illegible] ప్లీడర్లను గ్రహింపవలసి [illegible] పరీక్ష [illegible] ఫలితముల ప్రకారము [illegible] ఇంకను [illegible] న్యాయము [illegible] రాయబారులు విన్నవించిరి.

రాయబారము [illegible] ఆలోచించిన తరువాత, దివానుగారు సమాధానము చెప్పిరి. రాజ్యపాలనలో [illegible] న్యాయవిచారణ చాల ముఖ్యమైనది. అది [illegible] గౌరవమును సంరక్షింపవలెను. దీనికై [illegible] ప్రయత్నించుచున్నారని ఇస్మాయిలుగారు చెప్పిరి. ప్లీడర్లను [illegible] [illegible] అనుకూలముగా సమాధానము చెప్పిరి

సర్ మీర్జా ఇస్మాయిలుగారు

శృంగేరి శంకరాచార్యులు [illegible]

[illegible] హైదరాబాదు దివాని [illegible] మీర్జా ఇస్మాయిలుగారు [illegible] శృంగేరి పీఠాధిపులగు శంకరాచార్యులవారిని [illegible] దివానుగారికి [illegible] [illegible]

[illegible] [illegible] [illegible]

మిడ్నపూరు హిందూస్కూలుకు వెలి

బెంగాలు ప్రభుత్వపు చర్య

ఏప్రిలు 3 వ తేదినాడు బెంగాలు శాసనసభలో ఒకరడిగిన ప్రశ్నకు విద్యా మంత్రిగారు ఈ క్రింది విషయములను ప్రత్యుత్తరముగ తెల్పిరి

"౧౯౩౧—౩౨ సంవత్సరములలో ౧౪ యేండ్లకు పైబడిన వయస్సు గల్గి మిడ్నపూరు హిందూస్కూలులో చదివిన ఏ విద్యార్థికిగాని ప్రభుత్వోద్యోగము నీయరాదని బెంగాలు ప్రభుత్వమువారు నిర్ణయించుకొనినారు. ఈ విషయమును తలిదండ్రు లందరికి తెలుప వలసినదని మిడ్నపూరు జిల్లా మేజస్ట్రీటుగారు వేసుటయైనది. ఆస్కూలు విద్యార్థులకు ప్రభుత్వమువారి స్కాలర్‌షిప్పు లుండవు ఆస్కూలులో శిక్షణము [illegible] మొదల ప్రభుత్వమువారు వెలిచి [illegible] అంగీకరింతురు.

ఈ సంవత్సరమున ఒక విషయమును [illegible] మిడ్నపూరు జిల్లా మేజస్ట్రేటు [illegible] [illegible] ఉత్తీర్ణులబడిన ప్రద్యోత [illegible] మిడ్నపూరు హిందూస్కూలు [illegible]

హిట్లరు నిరంకుశ ప్రభుత్వము

హిట్లరుగారు జర్మనీలో ప్రభుత్వమందు చేరినది మొదలుకొని నాజీపక్షమును బలపరచుచు తద్విరుద్ధములగు వానిని అణగద్రొక్కు చట్టములను చేయుచున్నారు. ఏకచ్ఛత్రాధిపత్యముగల ఒక్కనియాజ్ఞకు జర్మనీ సంతతియు లోబడునట్లుచేయజూచుచున్నారు.

పూర్వకాలములోవలె జర్మను జాతీయ పరివర్తనములో సేవజేసినవారికి బిరుదులనిచ్చు పద్ధతిని లేవదీసినాడు

మరియు హిట్లరుగారికి జర్మనీ రాజ్యమందలి రాష్ట్రములయొక్క గవర్నర్లను నియమించు అధికారము నిచ్చు విషయమై ఒకచట్టమును మంత్రివర్గము విచారించుచున్నది. ఈ చట్టము ననుసరించి [illegible] మంత్రులను ఏర్పరచుకొను [illegible] అధికారము గల్గియుండును.

[illegible] క్రొత్తగా ఏర్పడిన [illegible] బ్యాంకు ప్రెసిడెంటు జర్మనీ యితరదేశములకు చెల్లింపవలసిన [illegible] [illegible] [illegible]

[illegible] జర్మని పార్లమెంటు యొక్క [illegible] [illegible] [illegible] వ్యవసాయక మంత్రి

కప్పగించు విషయమును హిట్లరుయొక్క మంత్రివర్గము ఆలోచించుచున్నది. ఇందువల్ల మరికొంత ఉద్యోగ, నాజీ కానివారినుండి తొలగింపబడినదగును.

౧౨౦౦౦ మందికి పనిపోవుట

మిల్లుల మూత

ఇందూరు దగ్గర సెహోర్ హుకుమ్‌చందు యొక్క మిల్లులు [illegible] మూయబడినవి. కారణమేమనగా మిల్లులలో తయారుచేయబడిన సామాను [illegible] అమ్ముడుపోవేదు. ఇందువల్ల ౧౨౦౦౦ మందిపనివాండ్రకు పనిపోవునభయము

సవర్ణులవీధులలో హరిజనుల భజన

సవర్ణులు సంతోషముతో జూచుట

[illegible] ఏప్రిలు ౨౧—

[illegible]

వశీకర లేహ్యమా ?"

[illegible]

అరగంటలో వీర్యమును గట్టిపరచును [illegible] బలమొసంగును. రక్తమును వృద్ధిపరచును. పురుషులకును ఉత్సాహమును కలిగించును. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] పోస్టేజి ఉచితము. [illegible] [illegible]

డాక్టరు ఏ. ఎస్. మూర్తి అం.ఎక్. చికాకోల్, (గంజాంజిల్లా)

దిగంబర యోగీ మాహాత్మ్యనిచే కనిపెట్టబడినది !!!

లోకప్రఖ్యాతివడసిన బంగారు మంత్రకవచములు.

ప్రాతీయులకు మంచితరుణము !

మించిన విచారించకపోరు !!

భూమండలమున నెందరో మహాపురుషులు కలరని నిర్ధారించుకు [illegible] దిగంబర యోగిపుంగవుని మహామంత్ర [illegible] [illegible] [illegible] విచారించుటెంతగాడు. బ్రహ్మతాపసులు, [illegible] మంచె యెవరి కోరికలు కొనసాగవు? [illegible] [illegible] [illegible] సంతానము, [illegible] నిరుద్యోగులకు [illegible] [illegible] [illegible] [illegible] వశీకరణమును, [illegible] రాజులకు జయము, అనారోగ్యులకు నారోగ్యమును చేకూర్చు [illegible] సందేహింప నవసరములేదు. కోరికలను ప్రసాదించుటలో కల్పవృక్షమును మించును. వేలకొలది యోగ్యతాపత్రములు [illegible] [illegible] [illegible] పురాణములు శోధించువారికి తెలియకపోదు. త్రిశంకుని విశ్వామిత్రుడు మహామంత్రశక్తిచే స్వర్గమునకుబంపకలిగెను. విశ్వామిత్రుడు మానవుడని యెల్లరెరిగిన విషయమే. యీసమయము మించిపోయినచో దొరుకుట అసాధ్యము.

వెండిది ౩—౦—౦

మేలు బంగారు హనుమాన్ కవచము ఖరీదు రూ ౫—౦—౦

రాగిది ౨—౮—౦

౯—౦—౦

ప్రసిద్ధి రామకవచము (స్పెషల్) బంగారుది స్పెషలుఖర్చు

పండిట్ ఆయుర్వేద్యాశ్రమము, నాగావళీవడ్డు

చికాకోల్ సిటీ (గంజాం జిల్లా)

కాంగ్రెసువారితో యోచింపవలెను

తెల్లపత్రము గూర్చి

మహాత్ముడు రాజప్రతినిధికి వ్రాసిన లేఖ

ఎట్లైనను మహాత్ముని విడుదలచేయవలెనని గత కొలది మాసములనుండి బ్రిటిషు [illegible] ప్రభుత్వవర్గమువారు గట్టి ప్రయత్నము చేసిరి. కాని గాంధిగారిని విడుదలచేయగానే మరల సత్యాగ్రహము ప్రారంభింపబడును అను అంశము స్పష్టముగా తేలినందున మహాత్ముని విడుదలచేయుటకు వీలులేనిస్థితి కలిగినది. కావున వెల్లింగ్డన్ ప్రభువునూ వీరి ప్రభుత్వమువర్గమువారికినిగల సం[illegible] తొలగించుటకు మహాత్మునినుండి ప్రకటన బడయుట ముఖ్యావశ్యకముగా యేర్పడినది. గనుక అట్టి ప్రకటన మహాత్ముడు పంపునట్లు కోరుటకు చివరకు వారు నిర్ణయించిరి. ఆ ప్రకటన యొక్క ముఖ్య భాగము అని బొంబాయి క్రానికల్ [illegible] క్రిందిభాగములను ప్రకటించినది

మహాత్ముని లేఖలోని వివరములు

"నా అభిప్రాయములను, నా నాయకత్వమును అంగీకరించి నన్ను గౌరవించిన కాంగ్రెసు సంఘము నకును నాకును [illegible] కలుగజేసిన స్థితిలో భారత రాజ్యాంగ విధానమును గూర్చి ప్రస్తుతము నేనేమి చెప్పుటకును వీలులేక యున్నది. [illegible] రాజ్యాంగవిధానము నందలి సూచనలు నిశ్చయముగా భారత [illegible] లాధికారము లని ఊహించుట కెట్టి నిదర్శనములు [illegible] పూర్ణస్వరాజ్యము యొక్క ముఖ్యాంశములతో [illegible] ఆర్డినెన్సు పరిపాలనము ఇండియా [illegible] వెనుకటి [illegible] ఇర్విను ప్రభువునకును నాకును [illegible] ఒడంబడికలో [illegible] కరాచిలో భారత కాంగ్రెసు సభయందు [illegible] ఆమోదించి [illegible] భారత ప్రజలకు [illegible] స్వతంత్ర [illegible] నమ్మకముతోడనే నేను ఇంగ్లండు [illegible] నన్ను గౌరవించెను. నూతన రాజ్యాంగ విధానమునకు సంబంధించిన సూచనలను నేను [illegible] కాంగ్రెసువారి [illegible] నాకు [illegible] స్వాతంత్ర్య విధానము [illegible] [illegible] కలిగించుట [illegible] [illegible] కాంగ్రెసు [illegible] ప్రోత్సాహము [illegible] [illegible] భారతీయులకు [illegible] తెలుపక యుండిరో నిజమైన [illegible] తలచుచున్నారు. [illegible] ప్రత్యేకాధికారముల [illegible] భావించుటయందు విశ్వాసము లేకపోవుటయె అని నేను తలచుచున్నాను. కాని అత్యావసరము కలిగినప్పుడు ప్రత్యేకాధికారము లుండుట అవసరమే అగును. కాంగ్రెసువారుగూడ ప్రస్తుత విపరీత పరిస్థితులలో కాంగ్రెసు అధ్యక్షులకు ప్రత్యేకాధికారముల నిచ్చియున్నారు. కావున శాసనసభలకు తగినంత అధికారము [illegible] స్వాతంత్ర్య [illegible] ప్రత్యేకాధికారముల [illegible] కలుగు ఉపద్రవము తొలగగలదు గాన నేను వీటికి అనవసరముగ ప్రాముఖ్యత నొసగను. గౌరవప్రదమగు పద్ధతి [illegible] మెలగుటకు నేను సిద్ధముగా నున్నానని [illegible] సహాయోగాలు నేను చెప్పియున్నాను. గత రెండు సంవత్సరములలోను కలిగిన ప్రమాదమునులు [illegible] అభిప్రాయములు పూర్తిగా తొలగుటకును, విభాగాల [illegible] సహకారము [illegible] కలిగించుటకు [illegible] ప్పటైన [illegible]

గొప్పమార్గముల బయలపడెనని నేను నమ్ముచున్నాను. కాని కాంగ్రెసుకు చెందిన నా సహాయకులతో ఆలోచింపకుండ కాంగ్రెసువారి ఉద్దేశమునుగూర్చి నేనిప్పుడేమియు చెప్ప [illegible] నా అశక్తతను మీరు గ్రహింపగలుగుదురని తలచుచున్నాను" అని మహాత్ముడు రాజప్రతినిధికి వ్రాసెను

మహాత్ముని లేఖనుచూచి ఆంధ్రులో [illegible] కోల్లగుకొద్ది [illegible] సమయమును [illegible] రాజప్రతినిధిగారును వారి మంత్రులును మహాత్ముని కాంగ్రెసువారిని వదలినట్లు [illegible] తీర్మానించిరని క్రానికలు పత్రిక వ్రాయుచున్నది

కాంగ్రెసు వ్యాపారములు

ప్రభుత్వ చర్యలు

ఏప్రిలు ౬ వ తేదినాడు ౬ మంది వాలంటీర్లు జాతీయ వారము జరుపుటకై లక్నోలో అమీనుద్దౌలా పార్కులో సభ జరుపుటకును ఊరేగింపులు చేయుటకును మొదలు పెట్టగా అరెస్టు చేయబడిరి.

అకోలాలో ఏప్రిలు ౬ వ తేదినాడు గాంధి దినోత్సవము జరిగెను. అరెస్టులు జరుగలేదు.

బ్రోచిలో ప్రసిద్ధుడగు కాంగ్రెసు వాదియైన చందు లాలు మునిసిపలు సరిహద్దులు దాటి పోరాదని నిషేధింపబడెను

దహ్నువులో కాంగ్రెసు బులెటినులను పంచుచుండగా ఇద్దరు కాంగ్రెసు వాలంటీర్లు అరెస్టుచేయబడిరి

ఏప్రిలు ౪ వ తేదినాడు కాంగ్రెసు బులెటిన్లను పంచిపెట్టుచుండగా హైద్రాబాదు (సింధు) లో ఇద్దరు ముసల్మాను వాలంటీర్లు అరెస్టుచేయబడిరి. మరియొక కాంగ్రెసు వాలంటీరు హైదరాబాదునుండి జైటకి తరిమివేయబడెను. [illegible] జిల్లా మేజిస్ట్రేటుకు తన [illegible] చెప్పుకొనవలసినదిగా ఆజ్ఞాపింపబడెను [illegible] సంఘములో వాల్గొని శిక్ష ననుభవించిన కాశీకి విద్యార్థి రామశరణు ఏప్రిలు మూడవతేది ఫైజాబాదు జిల్లా జైలునుండి విడుదల చేయుబడెను.

బొంబాయిలో కాంగ్రెసు కరపత్రములను పంచుచుండుట కారణముచే మహారాష్ట్ర పోలీసులు అహాస్టు [illegible] వ తేదినాడు అరెస్టు చేసిన యిరువురు కాంగ్రెసు వాలంటీర్లు ఏప్రిలు ౭ వ తేదినాడు విడుదల చేయబడిరి. [illegible] వారు సాక్ష్యము తగినంత దొరకలేదట. ఏప్రిలు ౫ వ తేదినాడు ౯౫౦ కాంగ్రెసు కరపత్రములతో అరెస్టు చేయబడిన నరోత్తము దేశాయి మరియొక వాలంటీరును పోలీసువారు పరీక్ష పూర్తి చేయుటకై మరికొంత కాలము తమకు కావలెనని కోర్టును కోరెదరు.

శ్రీ ఢిల్లీలో గాంధి దినోత్సవమును జరుపుచుండగా క్లాకు టవరు దగ్గర ఇద్దరు స్త్రీలును ఒక పురుషుడును అరెస్టు చేయబడిరి

పూనా రాష్ట్రీయ కాంగ్రెసు [illegible] కార్యదర్శిగా నుండిన శ్రీ రాంగోవింద రానడే మేజిస్ట్రేటు ఆజ్ఞను [illegible] జిల్లాలోని [illegible] వదలిపోయి [illegible] ఎప్రిలు [illegible] వ తేదినాడు విచారణ చేయబడి [illegible] [illegible] కఠినశిక్షయును రూ ౨౦౦ ల జరిమానాయును విధింపబడెను

గాంధి దినోత్సవ సందర్భమున ఏప్రిలు ౪ వ తేది నాడు బజారు గేటు వీధిలో జాతీయ పతాకము పట్టుకొని ఉపన్యాస మిచ్చుటకు యత్నించుచుండిన జయలక్ష్మివేణి బొంబాయి కాంగ్రెసు వారు కౌన్సిలు యొక్క ౬ వ డిక్టేటరు అరెస్టు చేయబడెను

ఏప్రిలు ౧ వ తేదినాడు ౬ గురు వాలంటీర్లు ఒక జాతీయ పతాకముతో కాంగ్రెసు నాదములుచేయుచు కన్ననూరులో ఊరేగుచుండగా పోలీసులు వారిని వెళ్లిపొమ్మనిరి పోనందున వారిపై బెత్తపు దెబ్బలు వేయబడెను. తర్వాత వారందరు అరెస్టు చేయబడిరి

బందరులో కల్లుఅంగడివద్ద పికెటింగు చేసినందుకు ౩ గురు స్త్రీలు మూడేసి నెలల శిక్ష విధింపబడిరి.

౫౦౦ పనివాండ్రు వెళ్లిపోవుట

ఇందూరుమిల్లుల దురవస్థ

ఇందూరు సంస్థానములో ౫ మిల్లులు మూయబడినవి. వాటిలో నాలుగు తమ ఉద్యోగులకు జబ్బు చెల్లించి వేసిరి

బయటినుండివచ్చిన పనివాండ్రను మాలిశిసుకొనిన వెంటనే వెళ్లిపోవలసినదని లేబరు ఆసోసియేషనువారు [illegible] నారు కావున మేమందరూ మిల్లులను మరల త్వరలో తెరుతురని కనబడుటలేదు. ఇప్పటికే ౫౦౦ మంది పనివాండ్రు ఇందూరును వదలినారని లెక్క వేయబడినది.

ఉజ్జయినిలో బినోదుమిల్లు యజమానులు [illegible] మిల్లు అధికారులు కూలివిషయమును [illegible] పరిష్కరించుటకు ఒప్పుకొనుటలేదు. [illegible] పనివారు [illegible] ఏప్రిలు ౭ వ తేది చెల్లించవలెనని మిల్లు [illegible] మూసివేయుదుమని మిల్లు యజమానులు ప్రకటించినారు.

G No 15

Reg No M. 2185

STAMP

Printed and published by G. Rama krishna Reddy at the Golkonda power Press, Hyderabad Editor K [illegible] Reddy